జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 8 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5

# మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది

- -రేగా కాంతారావు



**పినపాక, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇస్తానని ప్రజలను మోసంచేసిందని బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మంగళవారం పినపాక మండలం ఈ.బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయం వద్ద స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు



# ఏటీసీ కేంద్రాల పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:** రుద్రంపూర్ , మణుగూరు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి, ల్యాబ్ ఏర్పాట్లు, పరికరాల సరఫరా, విద్యార్థుల శిక్షణ కోసం ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏటీసీ కేంద్రాలు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని, యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏ టి సి కేంద్రాల ద్వారా సాంకేతిక శిక్షణ పొందిన యువత తక్షణ ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని, స్థానిక పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడతాయని అన్నారు, రుద్రంపూర్ ఏటీసీ కేంద్రంలో నిర్మాణ పనులు, ల్యాబ్ పరికరాల ఏర్పాటు, విద్యార్థుల శిక్షణ సదుపాయాల ఏర్పాట్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు కేంద్రంలో సాంకేతిక ల్యాబ్ ఏర్పాటు, కంప్యూటర్

మిగతా 2 లో...



# ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి

- జల్–జంగల్–జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ - ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** ఆదివాసీల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ, "జల్, జంగల్, జమీన్" నినాదంతో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కొమరం భీమ్ పోరాటం చరిత్రాత్మకమైందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల స్వయంపాలన, స్వాభిమానానికి ఆయన చేసిన త్యాగం నేటికీ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. కొమరం భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినం కాకుండా, గిరిజనుల హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఎమ్మెల్యే జారే పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాల సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి కొనసాగుతోందని తెలిపారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



**టేకులపల్లి, అక్టోబర్07, ప్రజాజ్యోతి:** అక్రమంగా రవాణా చేసేందుకు నిల్వ ఉంచిన 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం సివిల్ సప్లై అధికారి పట్టుకున్నారు. సివిల్ సప్లై డీటీ యాకుబ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం భూక్యా పాండు టేకులపల్లి గ్రామ పంచాయతీ టవర్ బజార్ పాండు ఇంటిలో తనిఖీ చేయగా (10 ) ప్లాస్టిక్ బస్తాలలో రేషన్ బియ్యం ఆక్రమంగా నిల్వ ఉన్నట్లు, ఆక్రమంగా బియ్యం రవాణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేయగా ఐదు క్వింటాల బియ్యం ఆక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని భూక్యా పాండు పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# భార్యను అతికిరాతకంగా నరికి చంపిన భర్త

- భయంతో తాను ఆత్మహత్య
- ఆనాథలుగా మారిన ఇద్దరు పిల్లలు

మద్యం మత్తుకు బానిసైన వ్యక్తి అనాలోచిత ఆలోచనలతో సైకోగా మారి కుటుంబాన్ని చిన్నవిన్నం చేసుకొని ఇద్దరు ఆడపిల్లలకు అన్యాయం చేశారు. కలకాలం ఉండాల్సిన కాపురంలో చిచ్చు పెట్టుకున్నాడు. అమాయకురాలైన భార్య తన పిల్లలు భర్త సర్వస్వం అనుకుంది భర్త తిట్టిన కొట్టిన భరించింది తన ఇద్దరు పిల్లలను చక్కగా చూసుకుంటుంది. మద్యానికి బానిసైన భర్త సైకోల ప్రవర్తిస్తూ ఎప్పుడు మద్యం మధ్యలో వచ్చి ఎవరిని కొడతారో అర్థం కాని పరిస్థితి పిల్లల సైతం భయం భయంగా పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఈ పరిస్థితుల్లో అన్ని భరిస్తున్న భార్యకు తన భర్త కాలయముడయ్యాడు తాను అనంత లోకాలకు వెళ్లి ఆ ముక్కు పచ్చలారని చిన్నారులకు అన్యాయం చేశారు వారికి ఎవరు న్యాయం చేస్తారు అనేది ప్రశ్నగా మారింది.





**జూలూరుపాడు, అక్టోబర్ 7 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం ముత్యాలమ్మ కాలనీకి చెందిన గోపీ 38కు మరియు ముత్యాలంపాడు కు చెందిన సునీత 36తో గత 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు కూడా ఉన్నారు గౌరీ. గీతాంజలి. ఇద్దరిలో ఒకరు ఇంటర్మీడియట్ చదువుతుండగా

మిగతా 2 లో...

## భార్యను అతికిరాతకంగా నరికి చంపిన భర్త



(మొదటి పేజీ తరువాయి…)

మరొకరు 9వ తరగతి స్థానిక పాఠశాలలో చదువుతోంది ఈ క్రమంలో గోపి మద్యానికి బానిసై తరచు సునీతతో గొడవపడటం కొట్టడం చేస్తూ ఉండేవాడు అయినా ఆ తల్లి తన బాధను ఎవరికీ చెప్పుకోకుండా తన పని తాను చేసుకుంటూ ఇద్దరు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది భర్త రేపో మాకపో మారతాడేమోనని ఎదురు చూస్తూనే ఉంది ఈ క్రమంలో కసాయిగా మారిన సైకో భర్త సునీత ప్రాణాలను తీసేందుకు సిద్ధమయ్యాడు పథకం ప్రకారం సునీతను తన మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని తనతోపాటు చిన్న కత్తిని సైతం తీసుకువెళ్లి పొలం పనులు చేసేందుకు తీసుకువెళ్లాడు భర్త మాటలు నమ్మిన సునీత పొలం వద్దకు వెళ్ళింది పొలంలో పనులు చేసుకుంటున్న క్రమంలో గోపి తన వెంట తీసుకువెళ్లిన కత్తితో సునిత తలపై ముఖంపై రక్త గాయాలు చేయడంతో సునిత పొలంలోనే ప్రాణాలు వదిలింది ఈ క్రమంలో ఏమీ తెలియనట్లు గ్రామంలోకి వచ్చాడు గ్రోపి అయితే సాయంత్రం ఆరు అవుతున్నప్పటికీ సునీత ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా సునీత రక్తపు మడుగులో విగతజీవిగా మారింది ఆమెను చూసిన బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు ముక్కు పచ్చలారని చిన్నారులు సైతం బిక్కుబిక్కుమంటూ . బోరు విలపించారు విషయం తెలుసుకున్న జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవితన సిబ్బందితో కలిసి పొలం వద్దకు వెళ్లి సునీత మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్న గోపి మరుసటి రోజు సునీతను హత్య చేసిన భయంతో ఏదో గుర్తుతెలియని పురుగులు మందు తాగి మరో పొలం వద్ద మంగళవారం ఉదయం కొన ఊపిరితో ఉన్నాడని బంధువులకు కబురొచ్చింది గోపి వద్దకు బయలుదేరిన బంధువులు గోపీని చూడగా అప్పటికే ప్రాణాలు వదిలాడు పోలీసులు గోపి మృతదేహాన్ని సైతం పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనాలోచిత నిర్ణయంతో సైకోగా మారిన భర్త భార్యను సైతం హత్య చేసి కానీ అనంతలోకాలకు వెళ్ళాడు తల్లిదండ్రులు లేని చిన్నారులను అనాధలుగా చేసి వెళ్లారు. వీధి వాసులు మాత్రం అహం శుభం ఎరగని సునీతకు ఎందుకు ఇంత కష్టం వచ్చిందో అర్థం కావడం లేదని అలాంటి మంచి మహిళను ఇంతవరకు చూడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏటీసీ కేంద్రాల పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



(మొదటి పేజీ తరువాయి…)

సిమ్యులేషన్ పరికరాల సరఫరా, శిక్షణ కోసం ప్రణాళికలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను పనులు వేగవంతం చేయాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. పనులలో ఏవైనా జాప్యం జరగకుండా, సమన్వయంతో ముందుకు సాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు . అవసరమైన సవరణలు తక్షణమే చేయాలని, కేంద్రాలు విద్యార్థుల శిక్షణ కోసం పూర్తిగా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామవరం ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపల్ ప్రభాకర్ , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం పోరాటం ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటం

- జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు శ్రీను



**పినపాక, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల విగ్రహానికి జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను మాట్లాడుతూ కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమన్నారు. ఆదివాసీ గుడాల్లో తమ రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని అని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు , ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు


## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నాం

- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**పినపాక, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు . మంగళవారం పినపాక మండలం ఎల్లిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో సుమారు 30 కుటుంబాలు పైగా చేరారని ఆయన తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంక నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో సిఎస్ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్





**కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, అక్టోబర్ 7:** మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యంలో బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి రూపిందర్ బ్రార్ , కోల్ ఇండియా పరిధిలోని అన్నీ బొగ్గు సంస్థల మరియు వాణిజ్య బొగ్గు మైనింగ్ కంపెనీల ప్రతినిధులతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ఆర్ విది విధానాలపై సమీక్షను నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు సింగరేణి సంస్థ తరపున సింగరేణి భవన్ నుండి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ , సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ హాజరయ్యారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బొగ్గు రంగంలో సిఎస్ఆర్ దాని పాలసీ ఫ్రేమ్ వర్క్ పై అన్నీ బొగ్గు సంస్థల ప్రతినిధులతో సమీక్షను నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు డివై.పిఎం బి.గట్టు స్వామి,సీనియర్ పిఓ గౌస్ పాషా,సీనియర్ అసిస్టంట్ రవి కిశోర్ గార్లు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం



**పాల్వంచ(రూరల్),అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో మంగళవారం పౌర్ణమి సందర్భంగా భక్తి శ్రద్ధల మధ్య చండీహోమం నిర్వహించారు.ముందుగా మేళతాళాలతో,వేదమంత్రోచ్ఛరల మధ్య అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుండి యాగశాలకు తీసుకువెళ్లి మండపారాధన,గణపతి పూజల అనంతరం చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ హోమంలో 22 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516 చెల్లించి పాల్గొన్నారు.అర్చకులు,వేదపండితులు హోమంలో పాల్గొన్న భక్తులకు ఆశీర్వచనాలతో పాటు అమ్మవారి శేషవస్త్రం,ప్రసాదం అందజేశారు.అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.మంగళవారం నాడు నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం,నీరాజనం, హారతి తదితర పూజా కార్యక్రమాలు అర్చకులచే నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి వారు ప్రకటనలో వివరాలు తెలియజేశారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి

**గుండాల. ప్రజా జ్యోతి. 7.** అఖిలపక్షం ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించారు మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి తురుము దెబ్బ మండల అధ్యక్షుడు గోవింద నర్సారావు ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు పూల మాలతో జయంతిని ఘనంగా నిర్వహించారు కొమరం భీమ్ 85వ జయంతి సందర్భంగా కొమరం భీం విగ్రహానికి పూల మాలలతో జయంతిని నిర్వహించిన అనంతరం పలువురు నేతలు మాట్లాడారు కొమరం భీమ్ జల్ జంగిల్ జమీన్ ఏజెన్సీ చట్టాల కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన పోరాటాలను ముందుకు తీసుకపోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఆనాడు కొమరం భీమ్ చేసిన త్యాగాల వల్లనే గిరిజన చట్టాలు కొన్ని అమలు అయ్యాయని ఆయన స్ఫూర్తి త్యాగం గుర్తు చేసుకోవడమే కాక ఏజెంట్ చట్టాల అమలుకై ఆదివాసులంతా ఏకం కావాలన్నారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య దొర తునం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడి వెంకటేశ్వర్లు మాస్ లైన్ నాయకులు శాంతయ్య శంకర్ రాష్ట్ర నాయకులు ఈసం శ్రీను రమణ బాబు మహేందర్ రామకృష్ణ లక్ష్మణ్ సుదర్శన్ సుధాకర్ వసంత్ పాల్గొన్నారు.



# వర్షాల వేళ సీజనల్ వ్యాధులపై అప్రమత్తం ఉండాలి

- జిల్లా అడిషనల్ వైద్యాధికారి డా.సైదులు



**టేకులపల్లి, అక్టోబర్07, ప్రజాజ్యోతి:** ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలు జ్వరాల బారినపడుతున్నారు.సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అడిషనల్ వైద్యాధి కారి డా.సైదులు అన్నారు.టేకులపల్లి మండలంలోని సులానగర్ పిహెచ్సి ను జిల్లా అడిషనల్ వైద్యాధికారి డాక్టర్ సైదులు మంగళవారం తనిఖీ చేశారు.ఆషాడే మీటింగ్లో పాల్గొని, పీహెచ్సీ సిబ్బందికి ఏఎన్ఎంలకు,ఆశ వర్కర్లకు సీజన్ వ్యాధులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలకు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. జలుబు, తలనొప్పి,ఒళ్లు నొప్పులు, దగ్గుతో అవస్థలు పడుతున్నారు.నిరం తరం వర్షం పడటం వలన ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితి. ముసురు మూసుకోవడం వలన చల్లటి వాతావర ణానికి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వ్యక్తులు,చిన్నపిల్లలు,వద్ధులు అయితే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలి చిపోవడం, వరదలు వంటి పరిస్థితు లలో దోమలు వృద్ధి చెందడానికి అవ కాశం ఉంటుంది. వర్షాకాలం, తరు వాతి నెలల్లో డెంగ్యూ-మలేరియావ ర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగు తుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపో వడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది.వర్షాకాలం, తరువాతి నెల ల్లో డెంగ్యూ-మలేరియా వంటి వ్యాధు ల రోగులు పెద్ద సంఖ్యలో కనిపిస్తారు.

**డెంగ్యూ ...**డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్.ఈ వైరస్ సోకిన దోమలు పగటిపూట ఎక్కువగా కుడ తాయి. అందుకే ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించాలని ప్రజలకు సూచిస్తున్నారు వైద్యులు.సాధారణ జ్వరం నుంచి అధి కంగా వచ్చే అవకాశాలు. ఫ్లూ వంటి లక్షణాలతో పాటు కొన్ని సందర్భా లలో రక్తస్రావం, రక్తపోటు లెవల్స్ పడి పోవడం, మరణం కూడా సంభవించ వచ్చు. డెంగ్యూ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్ లెట్స్ వేగంగా తగ్గు తాయి. అతి పెద్ద విషయం ఏమిటంటే, వ్యాధి సోకిన వ్యక్తిని సంప్రదించడం వల్ల డెంగ్యూ జ్వరం రాదు. దీన్ని నివా రించడానికి, దోమలను నివారించాలి.

**మలేరియా ....**డెంగ్యూ లాంటి మలే రియా కూడా ప్రమాదకరం. ఈ వ్యాధి పరాన్నజీవి వల్ల వస్తుంది. పరాన్నజీవి సోకిన దోమలు కుట్టడం వల్ల మలే రియా సోకుతుంది. మలేరియాలో, అధిక జ్వరం,వణుకు ఇవ్వడం ద్వారా చలిగా అనిపిస్తుంది. మలేరియా కూడా తీవ్రంగా ఉంటుంది. దీని కార ణంగా, ఊపిరితిత్తులలో ద్రవం పేరు కుపోతుంది, దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కొన్నిసార్లు మలేరియా కిడ్నీ-కా లేయం కూడా దెబ్బతింటుంది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు,సి హెచ్ ఓ పార్వతి,ఆరోగ్య విస్తరణాధి కారి దేవా,పిహెచ్న్ చంద్రకళ,విజయ, వెంకటేశ్వర్లు,కౌసల్య,ఏఎన్ లు పాల్గొన్నారు.

## కొమరం భీంకు ఘన నివాళులు



**టేకులపల్లి,అక్టోబర్07,ప్రజాజ్యోతి:** మండలంలోని బోడు గ్రామంలో కొమరం భీం వర్ధంతిని పురస్కరించుకొని ఆదివాసీ నాయకులు కుంజ సాంబయ్య, కుంజ వీరభద్రం ఆధ్వర్యంలో మంగళవారం కొమరం భీం 85వ వర్ధంతి సందర్భంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం నిజాం సర్కారుపై పోరాడిన గిరిజన పోరాట యోధుడు కొమరం భీం అని కొని యాడారు.కొమురం భీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కులను సాధించడానికి ప్రతి గిరిజన పౌరుడు నడుం భిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం దేవస రాజు,పూనెం వెంకట్, ముడిగ హరీష్,మాడే నవీన్, రామకృష్ణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బల మున్నచోట సిపిఎం పోటీ చేస్తుంది



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:** త్వరలో జరగ నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున్న చోట సిపిఎం ఒంటరి గానే పోటీ చేస్తుందని, అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జె. రమేష్ పిలు పునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ గతంలో సిపిఎం ప్రతినిధులు అవినీతి మరక లేకుండా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. స్థానిక సమస్యలపై అవ గాహన ఉన్న అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని, తలరాతను నిర్ణ యించే ఓటుని కులం, మతం, ప్రాంతానికి అమ్ముకోవద్దని సూచించారు. సమావే శంలో నాయకులు గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సున్నం గం గా, వై వి రామారావు, సంతోష్, డి సీతాలక్ష్మి, నాదెండ్ల లీలావతి, ఎస్డి ఫిరోజ్, నాగ రాజు, జీవనజ్యోతి, సంద్ర భూపేంద్ర, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సిఈజేపై దాడి ఖండన

- భద్రాచల న్యాయవాదుల నిరసన




**భద్రాచలం టౌన్, అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:**సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూ ర్తిపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యాన్ని కుదిపేసిందని భద్రాచల న్యాయవా దులు తీవ్రంగా ఖండించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్ యు) పిలుపు మేరకు మంగళవారం స్థానిక న్యాయవాదులు కోర్టు ప్రాంగ ణంలో నిరసన తెలిపారు. నినాదాలు చేస్తూ న్యాయవాదుల రాజ్యాంగ వ్యవ స్థను అవమానపరిచే ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిదేనని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లాయర్స్ యూనియన్ ప్రతి నిధులు మాట్లాడుతూ, సుప్రీం కోర్టు దేశ న్యాయ వ్యవస్థకు ప్రతీక అని ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు న్యాయ మూర్తుల భద్రతపైనే కాకుండా ప్రజల న్యాయవ్యవస్థపై నమ్మకాన్నీ దెబ్బతీస్తా యని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్ర మంలో భద్రాచలం యూనిట్ అధ్యక్షుడు, కార్యదర్శి, ఇతర న్యాయవాదులు పాల్గొని న్యాయవ్యవస్థకు తమ మద్దతును తెలిపారు.

## ఏజెన్సీలో జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ స్థానాలను షెడ్యూల్ తెగలకే కేటాయించాలి



**గుండాల. ప్రజా జ్యోతి. 7.** ఏజెన్సీలో జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ స్థానాలను షెడ్యూల్ కులాలకే కేటాయించాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది ఆదివారం మండల కేంద్రంలోని పగిడిద్దరాజు గద్దెల వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం ఆదివాసి ఐక్య కార్యా చరణ కమిటీ నాయకులు కోడం వెంకటేశ్వర్లు గుంపిడి వెంకటేశ్వర్లు వాగపో యినా చంద్రయ్య దొరలు మాట్లాడుతూ భద్రాది కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ ఇతర కులాలకు రిజర్వేషన్లు కల్పించడం అనేది ఏజెన్సీని మనిషి వేసే ప్రణాళికలు పన్నుతున్నట్లు తెలంగాణ ప్రభుత్వం తీరు ఉందని వారు ఆరోపించారు ఏజెన్సీలో ఎస్టీ మహిళ ఎస్టీ జనరల్ ఉండాలని కానీ ఇతర కులాలకు స్థానాలు ఎలా కల్పిస్తారు అని మండిపడ్డారు ఏజెన్సీ చట్టాలైన వన్ బై 59 వన్ బై 70 చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు ఏజెన్సీలో ఇతర కులాలకు రిజర్వేషన్ ఈయడం అంటే గిరిజనులకు అన్యాయం చేసినట్లేనన్నారు ఆదివాసులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని దీన్ని ఆదివాసులు తిప్పి కొట్టాలని వారు కోరారు గుండాల జడ్పిటిసి అభ్యర్థులుగా వాగపోయిన చంద్రయ్య దొర కొడెం వెంకటే శ్వర్లను ప్రకటించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు రమణబాబు ఒకె రామకృష్ణ ఈసం శ్రీను మహేందర్ గోవింద నరసింహారావు వసంత్ నాగరాజు లక్ష్మణ్ సుదర్శన్ శివాజీ సుధాకర్ కిరణ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్




**ఇల్లందు, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:**ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ వర్ధంతిని పురస్కరించుకొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సూచనల మేరకు స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ లపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి కొమురం భీమ్ గారు అని, జల్ జంగిల్ జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచిన యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు కొమురం భీం అని గుర్తు చేశారు. ఆదివాసీల ఆత్మగౌ రవ ప్రతీక కొమరం భీమ్ అని, స్వయం పాలన అస్తిత్వ ఉద్యమాలకు వేగుచుక్క కొమరం భీమ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్య నారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, వడ్డేపల్లి రాజేశ్వరి, గిన్నారపు రాజేష్, సత్తాల హరి కృష్ణ, కొంటూ రవికాంత్, ఘాజీ, మసూద్ రబ్బు, సామల రవితేజ, సంద ప్రవీణ్, దుంపటి కృష్ణ, వర రమేష్, బజారు సత్యనారాయణ, ముస్తఫా, సదరం మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఖండించండి: అఖిలపక్షం

**గుండాల. ప్రజాజ్యోతి. 7.** పాలస్తీనపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా గుండాల మండల కేంద్రంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు మంగళవారం మండల కేంద్రంలో అఖి లపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ర్యాలీని ఉద్దేశించి అఖిలపక్ష నేతలు మట్టి సత్యం కోరం సీతారాములు గుంపిడి వెంకటేశ్వర్లు వాగపోయిన రమేష్ అబ్దుల్ నవి గొల్లపల్లి రమేష్ లు మాట్లాడుతూ అమెరికా అండతో పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని మారణ హోమం సృష్టించడం సరైంది కాదని వారు ఆరోపించారు పాలస్తీర్ణ ప్రజలకు నిలువ నీడ లేకుండా తినడానికి తిండి లేకుండా విలవిలలాడుతున్నారని వారు పేర్కొన్నారు పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను భారత ప్రభుత్వం ఖండించాలని కోరారు ఈ కార్యక్ర



మంలో అఖిలపక్ష నేతలు యాసారపు వెంకన్న ఈసం మంగన్న తెల్లం రాజు పరిష్క రవి మోకాళ్ళ సమ్మయ్య బచ్చలి రామయ్య కల్తీ కృష్ణారావు షాహిద్ అరెమ్ రామా రావు వాగబోయిన బుచ్చయ్య పూణేం కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ ఆలయంలో హుండీ చోరీ

**భద్రాచలం, అక్టోబరు 7,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని భగవాన్ దాస్ కాలనీలో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం రాత్రి దొంగలు పడ్డారు. వారు ఆలయంలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యాలన్ని అక్కడే ఉన్న సీసీ కెమెరాలో సైతం రికార్డు అయ్యాయి. కాగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు సేకరించి ఆలయ కమిటీ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**బూర్గంపహాడ్,అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని కిన్నెరసాని వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను సోమవారం రాత్రి పట్టుకొని పీఎస్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపారు. బుడ్డగూడెం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో వెంటనే తనిఖీలు చేపట్టి వారిని పట్టుకున్నట్లు చెప్పారు.గ్రామాల్లో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ధ్యానం తో మానసిక ప్రశాంతత: ట్రైనర్ మాధురి

- హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలోఆశాలకు గర్భిణీలకుశిక్షణ



**జూలూరుపాడు, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పీహెచ్సీ నందు మంగళవారం శ్రీ రామచంద్ర మిషన్ హాట్ ఫుల్ నెస్ ఇంచార్జ్ నవీన్ రాథోడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి మరియు ఆశా వర్కర్లకు ఉచిత ధ్యాన శిక్షణ ఇచ్చిన హాట్ ఫుల్ నెస్ ట్రైనర్ మాధురి మరియు పద్మలుగర్భిణీ స్త్రీలకు మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ, మరియు సానుకూల ఆలోచనల అభివృద్ధి కోసం ప్రభుత్వ ఆశా వర్కర్లకు ధ్యానం మరియు మెదడుపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా మనస్సు స్థిరంగా ఉండడం, ఆరోగ్యకరమైన గర్భధారణకు సహాయపడే ఆలోచన విధానం, మరియు వైద్య సేవల్లో సానుభూతి భావం పెంపొందించడం వంటి ప్రయోజనాలు అందించే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి, హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, Hvs రాధిక, ప్రియదర్శిని, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎంఎస్ మరియు ఆశలు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



**చర్ల, అక్టోబర్ 07:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చిన్న ఇంద్రకీలాద్రి దేవాలయం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది. దసరా పండుగను పురస్కరించుకొని దుర్గామాతకు అత్యంత వైభవంగా శరన్నవరాత్రుల పూజా కార్యక్రమాలు నిర్వహించి సందర్భగా మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చర్ల మండలంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందారు.

# సంప్రదాయబద్దంగా సాగిన శబరి స్మృతి యాత్ర

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, దేవస్థానం ఈవో కె.దామోదర్రావు



**భద్రాచలం, అక్టోబరు 7,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శబరి స్మృతి యాత్ర శోభాయమానంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు వారి వెంట తెచ్చిన వివిధ రకాల పుష్పాలు, పత్రాలు, ఫలాలతో రామయ్యకు వన నీరాజనం సమర్పించడంతో పాటు రామాలయ వీధులన్ని శ్రీరామనామ స్మరణ శోభ సంతరించుకున్నాయి. శబరి స్మతి యాత్రలో భాగంగా తొలుత రామ లక్ష్మణులు, శబరి చిత్రపటాన్ని గిరిజన మహిళలు పట్టుకోగా, సంప్రదాయబద్ధంగా మేళతాళాలు, గిరిజన సంస్కృతిక కోలాటాలు నిర్వహించారు.ఈ సమయంలో భద్రగిరి ప్రదిక్షణ నిర్వహించారు. ప్రదర్శన నిర్వహిస్తున్న సమయంలో రామాలయం సమీపంలోని భక్తరామదాసు, తూము నరసింహదాసు, దమ్మక్క విగ్రహాల వద్ద పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం గిరి ప్రదిక్షణ అగ్నిమాపక కేంద్రం, యుబీరోడ్డు, అంబేద్కర్ సెంటరు, తాతగుడి సెంటర్, రాజవీధి మీదుగా రామాలయంకు చేరుకుంది. అనంతరం ఆలయంలోని ధ్వజ స్తంభం వద్ద బలిపీఠంకు శబరి జలాలతో గిరిజన మహిళలు అభిషేకంను సంప్రదాయబద్ధంగా జరిపారు. అనంతరం మేళతాళాలుతో పుష్పాలు, ఫలాలు, పత్రాలను తీసుకొని గిరిజన మహిళలు చిత్రకూట మండపంకు చేరుకొని అక్కడ దేవస్థానం అర్చకులకు వాటిని అందజేశారు. అర్చకులు ముందుగా విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం నిర్వహించారు. ఈ సమయంలో అర్చకులు శ్రీరామమంత్ర షడక్షారి పఠిస్తూ స్వామి వారికి వివిధ రకాల పూలతో స్వామి వారికి పుష్పార్చన జరిపారు. అలాగే ఫలాలను స్వామి వారికి నివేదన చేయడంతో పాటు హారతులతో స్వామి వారికి పూజలు జరిపారు. చివరగా నివేదన చేసి ప్రసాదాలను పూజ చేసిన పుష్పాలను, లడ్డూ ప్రసాదంను గిరిజనులకు అందజేశారు. అలాగే గిరిజన ముత్తైదువులకు సారెను ఐటీడీఏ పీవో బీ.రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్రావు అందజేసారు. అనంతరం గిరిజనులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఏఈవోలు శ్రావణ్ కుమార్, భవానీరామకృష్ణ, గిరిజన నాయకులు పూనెం కృష్ణ, ముర్ల రమేష్, వైదిక పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## ACP విష్ణుమూర్తి మరణం బాధాకరం :ఎస్పీ రోహిత్ రాజ్

- పార్థివ దేహంవద్ద నివాళులు.



**జూలూరుపాడు, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :** ACP గా పని చేస్తున్న జూలూరుపాడు మండల వాసి సబ్బతి విష్ణుమూర్తి గుండెపోటుతో హఠాత్ మరణం చెందారు. హైదరాబాద్ నుంచి విష్ణుమూర్తి భౌతిక కాయాన్ని సోమవారం రాత్రి స్వగృహం జూలూరుపాడు చేర్చారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మంగళవారం ఉదయం విష్ణుమూర్తిభౌతిక కాయం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ జూలూరుపాడు సర్కిల్ఇన్స్పెక్టర్ లక్ష్మి ,ఎస్సై బాదావత్ రవి లో ఉన్నారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో ఏసీపీ భౌతిక కాయంతో ప్రధాన రహదారిపై ఊరేగింపుగా తీసుకువెళ్లారు పోలీసులు లాంఛనాలతో ఏసిపి అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది..

## చెట్టుపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

**టేకులపల్లి,అక్టోబర్07,ప్రజాజ్యోతి:** మేకల మేత కోసం చెట్టు ఎక్కి కొమ్మలు నరుకుతుండగా ప్రమాదవశాత్తూ కింద పడి టేకులపల్లి మండలం చింతోని చెలక గ్రామపంచాయతీకి చెందిన బానోత్ రాందాస్ (44) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతోని చెలక పరిధిలోని అడవి ప్రాంతానికి సోమవారం మేకలు మేపడానికి వెళ్లి అడవిలో ఉన్నటువంటి చెట్టు పైకి ఎక్కి కొమ్మలు నరుకుతుండగా ప్రమాదవశాత్తూ చెట్టు మీద నుంచి కింద పడిపోయాడు. బానోత్ రాందాస్ కడుపు కింద భాగంలో నొప్పిగా ఉందని చెప్పగా మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెంలోని ఉషశ్రీ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా సోమవారం 6 వ తేదీ రాత్రి 8 గంటలకు మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతిడి కొడుకు బానోత్ కళ్యాణ్ (25) బోడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై పి. శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో వాల్మీకి జయంతి వేడుక




**చర్ల, అక్టోబర్ 07: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం తేగడ లో గల శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో వాల్మీకి జయంతి వేడుకను నిర్వహించారు .పవిత్ర రామాయణ రచయిత వాల్మీకి మహర్షి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు వాల్మీకి మహర్షి డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. శ్రీరాముని జీవిత గాధను రామాయణముగా మహా కావ్యం రచించి ఆదికవి అయ్యారు అని శరీరానికి గుణానికి చాలా భేదం ఉంది అని శరీరం ఏక్షణంలోనైనా పతనమౌతుంది కాని సృష్టి చివరి వరకు నిలిచి ఉండేది గుణం మాత్రమే అని అలాంటి గుణగణాలు నేటితరం పిల్లల్లో అలవడాలంటే వారికి ఇలాంటి పాఠాలు బోధించాలి .రామాయణంలో ఏ చిన్న ఘట్టాన్ని చూసినా అక్కడ రాముడి ప్రవర్తన ఆదర్శప్రాయంగా ఉంటుంది. తల్లిదండ్రుల పట్ల పుత్రుడిగా రాముడి ప్రవర్తన పుత్ర ధర్మానికి ఆదర్శం. గురువైన విశ్వామిత్రుడితో ప్రవర్తన శిష్య ధర్మానికి ఆదర్శం. అడవిలో రుషులకు రక్షణ కల్పించడం, రాక్షస సంహారం రాజధర్మం. భార్యను ప్రేమించడం, ప్రజలను కన్న బిడ్డల్లా చూడటం, దుష్టులను శిక్షించడానికి ధర్మాన్ని రక్షించడానికి ఎంతదూరమైనా వెళ్ళటం వంటి సద్గుణాలు మూర్తీభవించిన వ్యక్తి స్త్రీ వ్యామోహం, ధన వ్యామోహం, పదవీ వ్యామోహం వంటి దుర్గుణాలు లేని వ్యక్తి. త్రేతా యుగంలో ఆదర్శ మానవ జీవితాన్ని గడిపి సామాన్యుడిగా అసామాన్య ప్రజ్ఞ చూపించిన మహావ్యక్తి శ్రీరాముడు. రామాయణం చదివి అనుసరించినవారంతా ఉత్తములుగానే ఉంటారన్నది శ్రీ సరస్వతి విద్యానికేతన్ ఆలోచన. అందుకే మంచి విలువలు నేర్పించడానికి బాల్యం నుంచి పిల్లలకు బోధించే కథ ఇది, వాల్మీకి జ యంతి సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులందరికీ రామాయణాన్ని కథ రూపంలో వివరించడం జరిగింది అని సంస్థ డైరెక్టర్ లిఖిత వివరించారు. వా ల్మీకి మహర్షిగా గోమ్మగూడెం రితేష్, శ్రీరాముడిగా హర్షిత్ సీతమ్మవారీగా చో క్ష, హనుమంతునిల హృద్వి వేషధారణ చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కా ర్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఏ టి ఏ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి వేడుక



**చర్ల, అక్టోబర్ 07(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం ఆదివాసి ఆరాధ్య దైవం కొమరం భీమ్ వర్ధంతి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ చర్ల , ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో చర్ల ఆశ్రమ పాఠశాల ఉంజుపల్లిలో కొమరం భీమ్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి, ఘన నివాళులు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏటీఏ మండల ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మీపతి మాట్లాడుతూ కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆయన్ని ఈరోజు స్మరించుకోవడం ప్రతి ఆదివాసి నైతిక బాధ్యత అని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మన కొమరం భీం వర్ధంతిని ఆదివాసీల రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు ఆదివాసులంతా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలియజేశారు. ఆదివాసీల స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కోసం జల్ జంగిల్ జమీన్ (నీరు, అడవి, భూమి) నినాదంతో పోరాడి నిజాం రాజుల కు చుక్కలు చూపించిన మన్యం వీరుడు మన కొమరం భీమ్‌అని ఆదివాసి గూడేలు 12 అన్నింటికి నాయకుడిగా ఉండి మాకు సామంత రాజు లాగా ఉండాలని సగం పన్ను ఉంచుకొని సగం చెల్లిస్తే చాలు అని నిజాం రాజులు బంపర్ ఆఫర్ ఇచ్చినప్పటికీ నిస్వార్థంగా వారి ఆఫర్ ని వెంటనే తిరస్కరించి మీకెందుకు మేము పన్ను కట్టాలి అని ప్రశ్నించారు అని నీతి నిజాయితీ, నిబద్ధత కలిగిన మన ఆదివాసి నిజమైన బొబ్బిలి కొదమ సింహం మన కొమరం భీమ్ కావున ప్రతి ఒక్క ఆదివాసి కొమరం భీమ్ భావజాలాన్ని ఆశయాలని కలిగి ఉండి నిజాయితీగా ధైర్యంగా న్యాయం కోసం, ఆదివాసీల హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర నాయకులు బండ బోయిన సత్యనారాయణ , పాఠశాల హెచ్ఎం గొంది విగ్నేశ్వర రావు , ఏటిఏ గౌరవ అధ్యక్షులు సోయం శేషు , కార్యదర్శి తాటి శ్రీను , డిప్యూటీ వార్డెన్ కొమరం కోటేశ్వరరావు , ఎన్ బాబురావు , మహిళా టీచర్ శ్రీదేవి , జి.రాణికుమారి , పూసం. మౌనిక , తెల్లం లక్ష్మి , సున్నం కామరాజు , పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీం 85 వ వర్ధంతి



**చర్ల, అక్టోబర్ 07:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చర్ల మండల కేంద్రంలో కొమరం భీం వర్ధంతి వేడుకలను చర్ల మండల ఆదివాసీ జేఏసీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి. రామకృష్ణ మాట్లాడుతూ కోమరం భీం చేసిన నినాదన్ని గుర్తు చేస్తూ జల్ జంగిల్ జమిన్ నినాదంతో యువత ముందుకు సాగాలని అలాగే ఆదివాసీ ఆరాధ్య దేవుడు కోమరం భీం అని ఈ సందర్భగా కోమరం బీమ్ చేసిన ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ యువత ఉద్యమం చేయాలని. కోమరం భీం వల్లనే మాన జాతి కి రిజర్వేషన్ 5 వ షెడ్యూల్ ఏరియా వచ్చిందని కోమరం భీం ఉద్యమం ధ్వరనే 1/59,1/70.పెస లాంటి చట్టాలు వచ్చేయని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధి గా హాజరైన నాయక్ పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం. రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీ పితామహుడు మాన కోమరం భీం అని కొనియాడారు.అలాంటి ఉద్యమం చేసిన కోమరం భీం మన జాతిలో పుట్టడం మనకు గౌరవము అని ప్రతి ఒక్కరు ఉద్యమ బాటలో నడవాలని సూచించారు .ఈ కార్యక్రమం లో ఏ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు సప్కా. నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ ఉద్యమం కెరటం కోమరం భీమ్ అని మా నీళ్లు మాది మా అడవి మాది మా రాజ్యం మాది అని బ్రిటిష్ నిజాం ప్రభుత్వనికి వ్యతిరేకం గా ఉద్యమం చేసిన గొప్ప వ్యక్తి అని ఇప్పుడు మనం ఇలా ఉన్నాం అంటే కోమరం భీమ్ పోరాటం చేయడం వల్లే అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో చర్ల ఆదివాసీ జేఏసీ నాయకులు మాజీ ఎంపీపీ గోంది. ముయన్న, బీరబోయిన. శేఖర్. పూనెం. వరప్రసాద్. ఇర్ప. అంజిబాబు. తాటి. వెంకటేశ్వర్లు. తాటి. శ్రీను. మడప. భరత్ పాల్గొన్నారు .

## సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించిన :ఏఐఎస్ఎఫ్




**పాల్వంచ(రూరల్),అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:** సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. గవాయ్‌పై బీజేపీ,ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ తెలిపారు.పాల్వంచలోని చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వరక అజిత్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసిరి దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఇది పూర్తిగా ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం జరిగిన కుట్ర అని తెలిపారు.ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్‌పై మాత్రమే కాకుండా భారత రాజ్యాంగం,స్వతంత్ర న్యాయవ్యవస్థ,ప్రజాస్వామ్య విలువలపై నేరుగా దాడులు చేస్తున్నాయని అజిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ప్రయత్నంగా ఈ ఘటనను ఆయన అభివర్ణించారు.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే తీర్పులు ఇచ్చిన వ్యక్తి అని,ఆయనపై దుష్ప్రచారం చేయడం,న్యాయవ్యవస్థను రాజకీయ ఒత్తిడులకు లోనుచేయించే కుట్ర అని పేర్కొన్నారు.దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ఈ ఘటనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఆర్ఎస్ఎస్ వ్యాప్తి చేస్తున్న విద్వేష సంస్కృతే దేశ ప్రజల మధ్య విభేదాలను పెంచుతోందని వ్యాఖ్యానించారు.ఈ ఘటనను దేశ ప్రజలందరూ ఏకస్వరం గా ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్,జిల్లా సమితి సభ్యులు రాజు,కమల్,పట్టణ నాయకులు ఉమామహేష్,నివాస్,మహేష్, వినయ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జపమాల మాత దేవాలయ స్వర్ణోత్సవ వేడుకలు





**ఇల్లెందు,అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:** పట్టణంలోని మెయిన్ రోడ్ ఆర్సియం చర్చి (పరిశుద్ధ జపమాల మాత దేవాలయం) స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఇల్లెందు మెయిన్ రోడ్ ఆర్సియం చర్చ్ ఫాదర్ ఏ. సునీల్ జయ ప్రకాష్ ఆధ్వర్యంలో చర్చి 50 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్సియం సంఘం ఖమ్మం పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్ డి.డి పాల్గొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న ఇల్లెందు పట్టణంలో గత 50 సంవత్సరాల క్రితం నిర్మించిన జపమాల మాత దేవాలయ స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఆర్సియం క్రైస్తవ సంఘస్తులు, కుటుంబ సమేతంగా ప్రతిరోజు జపమాల చేయడం వలన మరియమాత దీవెనలు, రక్షణ పొందుతారని తెలిపారు. చర్చి స్వర్ణోత్సవ వేడుకలు ఏర్పాటు చేసిన స్థానిక ఫాదర్ సునీల్ జయ ప్రకాష్ ని, సహకరించిన సంఘస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓసిడి ఫాదర్ అమృత రాజు, డీన్ ఫాదర్ జయానంద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు ఫాదర్లు, సిస్టర్, క్రైస్తవులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి టీడీపీ సిద్ధం




**ఇల్లందు, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి టీడీపీ సిద్ధంగా ఉందని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లా డుతూ ఇల్లందు మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ పోటీ చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఏకైక పార్టీ టీడీపీ అని, తెలుగు వారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా అని, దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు, ఆ తరువాత అని ప్రతి ఒక్కరు ఇప్పటికీ గుర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి ప్రజలలోకి వెళ్లడం జరిగిందని, మండలంలోని ఎంపీటీసీ స్థానాలకు టిడిపి పోటీ చేస్తుందని అలాగే పంచాయతీ, వార్డు స్థానాలకు టిడిపి అభ్యర్థులు పోటీలో ఉంటారన్నారు. టిడిపితో కలిసి వచ్చే పార్టీలతో పొత్తులు ఉంటాయని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తాను చాటుతామని స్పష్టం చేశారు.

# అక్టోబర్ 15 లోపు ఆయుధాలను అప్పగిస్తాం

- **మాడ్ డివిజన్ పేరున మావోయిస్టుల లేఖ విడుదల**

**చర్ల, అక్టోబర్ 07:(ప్రజా జ్యోతి ):** సాయుధ పోరాటాన్ని త్యజించడానికి మద్దతుగా మావోయిస్టు పార్టీ మాడ్ డివిజన్ పేరున లేఖ విడుదల చేసారు. ఆ లేఖలో మా పోలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను నేతృత్వంలోని సాయుధ పోరాటాన్ని త్యజించాలనే నిర్ణయానికి మా మార్ డివిజనల్ కమిటీ మద్దతు ఇస్తుంది. డివిజన్లోని వివిధ విభాగాలకు చెందిన మా సహచరులు కూడా దీనికి అనుకూలంగా ఉన్నారు. గతంలో ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మా పార్టీ ప్రధాన కార్యదర్శి మా బ్యూరో ఇన్చార్జ్ నేతృత్వంలో ఏప్రిల్, మే నెలల్లో జరిగిన ప్రయత్నాలకు మేము పూర్తిగా మద్దతు ఇచ్చాము. ఆ సమయంలో సాయుధ పోరాటాన్ని త్యజించాలనే నిర్ణయానికి కూడా మేము అంగీకరించాము.కామ్రేడ్ సోను కార్యకర్తలకు చేసిన విజ్ఞప్తులను ప్రజలకు చేసిన విజ్ఞప్తులను మేము చదివాము. దేశంలో ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను సరిగ్గా గుర్తించడంలో తదనుగుణంగా విప్లవాత్మక ఉద్యమంలో అవసరమైన మార్పులు చేయడంలో మా సి సి విఫలమైంది. ఫలితంగా ఉద్యమం క్రమంగా బలహీనపడింది. ఉద్యమంలో చురుకైన ప్రజల భాగస్వామ్యం కూడా తగ్గింది. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ముందుకు తీసుకెళ్లడానికి మాకు చాలా అవకాశాలు ఉన్నాయి కానీ వాటిని స్వాధీనం చేసుకోవడంలో మేము విఫలమయ్యాము. మారిన పరిస్థితులకు అనుగుణంగా లేని తప్పుడు నిర్ణయాల కారణంగా మా ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ పరిస్థితిలో, సాయుధ పోరాటాన్ని విడిచిపెట్టి, అన్ని స్నేహపూర్వక సంస్థలతో కలిసి ప్రజలలో పనిచేయాలని మేము నిర్ణయించుకున్నాము.ప్రస్తుత పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నందున మేము తీసుకుంటున్న నిర్ణయాన్ని అర్థం చేసుకుని మద్దతు ఇవ్వమని మేము ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

**రాష్ట్ర ప్రభుత్వాలకు మా విజ్ఞప్తి:** మా డివిజనల్ కమిటీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని డివిజన్లోని పార్టీకి పీపుల్స్ కన్స్ట్రక్షన్ కార్మికులకు వివరించాలి. కొనసాగుతున్న అణచివేత ప్రచారాల మధ్య మేము ఈ పనిని పూర్తి చేయలేము. మేము దీన్ని సాధ్యమైనంత తక్కువ సమయంలో పూర్తి చేస్తాము. మాడ్ ప్రాంతంలో ఎటువంటి చట్టవిరుద్ధ



भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
माड़ डिविजनल कमेटी

प्रेस वक्तव्य

04–10–2025

सशस्त्र संघर्ष को त्यागने का समर्थन में

हमारे पोलिट ब्यूरो सदस्य कामरेड सोनू के नेतृत्व में लिए गये सशस्त्र संघर्ष त्यागने की निर्णय को हमारी माड़ डिविजनल कमेटी समर्थन कर रही है. हमारे डिविजन में मौजूद कई विभागों के साथी भी इसके पक्ष में हैं. इससे पहले हमारे पार्टी महा सचिव और हमारे ब्यूरो प्रभारी के नेतृत्व में अप्रैल, माई महीनों में सरकार के साथ शाति वार्ता के लिए कोशिशें को भी हम पूर्ण रूप से समर्थन किये थे. सशस्त्र संघर्ष को त्यागने के निर्णय को लेकर भी उस समय सहमत व्यक्त किये थे.

कामरेड सोनू द्वारा उपलब्ध किये कैडर के लिए अपील और जनता के लिए अपीलों को हमने पढ़ लिये. देश और दुनिया में बदलते परिस्थितियों को सही पहचान कर, उसके मुताबिक क्रांतिकारी आंदोलन में जरूरी बदलावें करने में हमारे सीसी विफल रही. इसके परिणाम स्वरुप आंदोलन लगातार कमजोर होते आया. आंदोलन में जनता का सक्रिय भागीदारी भी कम हुई. आंदोलन को मजबूत करने व आगे बढ़ाने का कई मौके मिले लेकिन हम इस्तेमाल नहीं कर सके. बदली हुई परिस्थितियों से मेल नहीं खाने वाले गलत निर्णयों के कारण हमारे कोशिशें विफल रहा. इस स्थिति में सशस्त्र संघर्ष को त्याग कर सभी मित्र संगठनों से मिलकर जनता के बीच में काम करने का निर्णय हमने लिया है.

गंभीर बनी हुई आज के स्थिति में हमारे द्वारा लिये जा रहे इस निर्णय को समझने व समर्थन करने हम जनता से अपील कर रहें हैं.

**केंद्र, राज्य सरकारों से हमारे अपील:**

हमारे डिविजनल कमेटी द्वारा लिये गये इस निर्णय को डिविजन में मौजूद पार्टी और जन निर्माणों के साथियों को समझाने की जरूरत है. लगातार जारी दमन अभियानों के बीच इस काम को पूरा नहीं कर सकेंगे. कम से कम समय में इसे हम पूरा करेंगे. हम जिम्मेदारी के साथ कह रहे है कि माड़ इलाके में कोई गैर–कानूनी गतिविधिया नहीं रहेंगे. इसके लिए कुछ समय के लिए पुलिस गस्त अभियानों को स्थगित करे. इसी महीना 15 तारीख से पहले इस काम को हम पूरा करेंग.

सणीता
सणीता
सचिव
माड डिविजनल कमेटी
भाकपा (माओवादी)

కార్యకలాపాలు జరగవని మేము బాధ్యతాయుతంగా ప్రకటిస్తున్నాము. దీనిని సాధించడానికి, దయచేసి కొంతకాలం పోలీసు గస్తీని నిలిపివేయండి. ఈ నెల 15వ తేదీలోపు మేము ఈ పనిని పూర్తి చేస్తాము అని రాణిత, సనిత,దర్శి ,మాడ్ డివిజనల్ కమిటీ పేరున సిపిఐ (మావోయిస్ట్) లేఖ విడుదల చేసారు.